8వ పాఠం మే 15-21

# నిబంధన ధర్మశాస్త్రము

సబ్బాతు మధ్యాహ్నము మే 15

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : నిర్గమ 19:6; యెషయా 56:7; హెబ్రీ 2:9; ద్వితి 4:13; 10:13; ఆమోసు 3:3; ఆది 18:19.**

**కంఠతవచనం : "కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞలననుసరించి నడుచుకొనువారికి తన నిబంధన స్థిరపరచువాడును, వేయి తరములవరకు కృప జూపువాడును, నమ్మతగినదేవుడుననియు, తన్ను ద్వేషించు వారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వారికి దండన విధించువాడనియు నీవు తెలిసికొనవలెను" (ద్వితియో 7:9).**

"దేవుడు మనలను నడిపించాలనే కోరిక కలిగియున్నట్లు కీర్తన 23 సూచించుచున్నది. "తన నామమును బట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు" అని 3వ వచనములో దావీదు ప్రకటించాడు. దేవుడు నీతిమంతుడు గనుక ఆయన మనలను ఎన్నడూ చెడు మార్గము వైపు నడిపించడు. మన జీవితములో ఆధ్యాత్మికముగా నడుచుకొనుటకు క్షేమకరమైన త్రోవలను దేవుడు సమకూర్చును.

సురక్షితమైన నీతిమార్గములు ఏమిటి? ఈ ప్రశ్నకు జవాబును వేరే కీర్తన కారుడు ఒక ప్రార్ధనా విన్నపము ద్వారా తెలియపర్చాడు. "నీ ఆజ్ఞల జాడను చూచి నేను ఆనందించుచున్నాను. దానియందు నన్ను నడువజేయుము" కీర్తన 119:35. నీ ఆజ్ఞలన్నియు న్యాయములు" (కీర్తన 119:172). దేవుని ధర్మశాస్త్రము ఒక క్షేమకరమైన స్థిరమైన లేక దృఢమైన మార్గమువంటిది. మోసకరమైన బురదవంటి జీవితమును జీవించుచున్న మానవుని ధర్మశాస్త్రము నిర్దేశించే మార్గము వెంబడి నడుచుకొనుటకు సహాయపడమని ఆ ప్రార్ధన యొక్క భావమైయున్నది.

దేవుని యొక్క ధర్మశాస్త్రము మరియు సీనాయి నిబంధనలో దాని స్థానమును గురించి ఈ వారము మనము అధ్యయనము చేయబోవుచున్నాము.

## ఈ వారం పాఠములోని ముఖ్యాంశములు

**ఏర్పరచుకొనబడిన ఇశ్రాయేలు అనగా అర్ధమేమిటి? ఏర్పరచుకొనబడిన ఇశ్రాయేలుకు మనము ఏవిధముగా సమాంతరముగా ఉన్నాము? నిబంధనలో ధర్మశాస్త్రము ఏవిధంగా ప్రధానమైనది? షరతులు లేకుండా నిబంధన ఏర్పడినదా? నిబంధన బాంధవ్యములో విధేయత ఎందువలన విడదీయరానిదిగా ఉన్నది?**

– మే 22 సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మే 16

## ఏర్పరచుకొనబడిన ఇశ్రాయేలు (ద్వితియో 7:7)

దేవునితో నిబంధన చేసుకొనుటకు ఇతర దేశములు మొదట తిరస్కరించుటవలన ఇశ్రాయేలుతో దేవుడు నిబంధన చేసుకొనెను అని యూదయ సంప్రదాయము బోధిస్తుంది. ఆవిధముగా ఆలోచన చేయుటకు బైబిలు సంబంధమైన ఆధారమేమిలేదు. కారణము ఏదైనా కావచ్చునని వారిని ఏర్పరచుకొని, వారికి ఒక గౌరవమును, గొప్ప గుర్తింపును యిచ్చి వారి యెడల ఆయన ప్రేమను వ్యక్తపర్చి తన ప్రజలుగా చేసుకున్నాడు. వారు రాజకీయముగాను, సైనికపరముగాను బలహీనులైన బానిస తెగలకు చెందినవారైయున్నారు. సంఖ్యాపరముగా కూడా చాలా తక్కువలో ఉన్నారు. సంస్కృతి మరియు మత విషయములను గమనిస్తే వారి సొంతమంటూ లేకుండా ఇతర జాతులతో కలిసిపోయి ఎక్కువ పలుకుబడి లేని జనముగా ఉన్నారు. అటువంటి నేపథ్యము కలిగిన ఇశ్రాయేలును దేవుడు ఏర్పరచుకొని తన ప్రేమను మరియు కృపను కనుపర్చుటలో ఆయన మర్మము దాగియున్నది.

అదే సమయములో ఏర్పరచుకొనెను అనే భావమును గూర్చి ఆలోచన చేసినప్పుడు వేదాంతపరమైన అపార్థమును కలిగించే అవకాశమున్నది కాబట్టి కొంచెము జాగ్రత్తగా పరిశీలించడం అవసరము. దేని నిమిత్తము దేవుడు ఇశ్రాయేలును ఏర్పరచుకొనెను? ఇతరులందరిని తిరస్కరించి ఇశ్రాయేలును మాత్రమే విమోచించుట కొరకు దేవుడు ఏర్పరచుకొనెనా? లేక ఇశ్రాయేలుకు దేవుడు ఏమి అనుగ్రహించెనో దానిని వారు లోకానికి అందించే సాధనములుగా ఉపయోగపడాలనే ఉద్దేశముతో వారిని ఏర్పరుచుకొనెనా? ఈ ప్రశ్నలకు క్రింది వాక్యాలిచ్చే జవాబులేమిటి?

నిర్గమ 19:6 ..........................................................................

యెషయా 56:7 ......................................................................

హెబ్రి 2:9 ............................................................................

సెవెంతుడె ఏడ్వంటిస్టు సభ్యులముగా మనము మాత్రమే విమోచింపబడుదుమని కాకుండా, త్రిదూత వర్తమానాలను ఆధారము చేసుకొని ఈ లోకానికి రక్షణ సువార్తను ప్రకటించుట కొరకు ఏర్పర్చుకొనబడిన నవీన ఇశ్రాయేలుగా ఎంచబడాలని కోరుకుంటున్నాము. అనగా ఇతరులకెవ్వరికి లేని వర్తమానము మన యొద్ద ఉందనియు, ఆనాడు ఇశ్రాయేలువలె వారు మట్టుకే విమోచన మరియు రక్షణ వర్తమానమును దాచిపెట్టుకొనినట్లు మనము దాచకుండా సువార్తను ప్రకటించవలసియున్నాము. మానవ

జాతి అంతటి కొరకు క్రీస్తు మరణించాడని నమ్ముచున్నాము. (హెబ్రి 2:9) అదే వర్తమానమును ప్రకటించుట కొరకు మన సంఘము పిలువబడినది.

**సంఘములో మన పాత్రను గూర్చి ఆలోచించుండి. ఏ కార్యమును చేయుటకు పిలువబడితిమో దానిని చేయుటకు నీవేమి చేయగలవు? నీవు చేయవలసినదంతయు చేయని పక్షమున ఆ పనికి ఆటంకముగా నీవు నిలువబడితివని గుర్తించు.**

**సోమవారం** **మే 17**

## కలిపివుంచే బంధము

"మరియు మీరు చేయవలెనని ఆయన విధించిన నిబంధనను అనగా పది ఆజ్ఞలను మీకు తెలియజేసి రెండు రాతి పలకల మీద వాటిని వ్రాసెను" (ద్వితి 4:13)

నిబంధన గూర్చి ఎంత ఆలోచన చేసినప్పటికి అది ఎల్లప్పుడు కృపా నిబంధనగానే కనిపిస్తుంది. ఎవరైతే దేవునితో రక్షణార్ధమైన బాంధవ్యమును కలిగియుంటారో దాని ఫలితముగా వారు ఎంత అయోగ్యులైనప్పటికి దేవుడు వారి మీద తన కృపను కుమ్మరిస్తాడు. అయితే కృప వున్నది కదా అని అవిధేయత కలిగి జీవించుటకు అదేమీ అనుమతిని ఇచ్చుటలేదు. యదార్ధముగా నిబంధన మరియు ధర్మశాస్త్రము కలిసియున్నవి. అది విడదీయరాని బంధమును కలిగియున్నవి.

**ఇక్కడ పేర్కొనబడిన అంశమును చూడండి. అది ఎంత దృఢముగా నిబంధనను మరియు ధర్మశాస్త్రమును కలిపి ఉంచుతుంది? నిబంధనకు ధర్మశాస్త్రము ఏవిధముగా మూలమో అది ఎట్లు చూపించుచున్నది?**

నిబంధన అనగా ఏమైయున్నది అనే విషయాన్ని గూర్చి ఆలోచించినప్పుడు ధర్మశాస్త్రము యొక్క భావము దానిలో పూర్తిగా ఇమిడియున్నట్లు కనిపిస్తుంది. నిబంధనకు సంబంధించిన ఇతర విషయాలను ప్రక్కన పెట్టి అందులో ఉన్న బాంధవ్యమును గూర్చి ఆలోచించినచో దానికి సంబంధించిన కొన్ని నియమములు మరియు హద్దులు ఏర్పాటు చేసుకొనవలసియున్నది. ఒక వ్యాపార భాగస్వామ్యము, ఒక స్నేహము లేక ఒక వివాహము కొన్ని నియమాలను హద్దులు పాటించనిచో ఎంతకాలము నిలుస్తుంది? ఒక భర్త వేరొక స్త్రీతో సంబంధము పెట్టుకున్నచో లేక ఒక వ్యక్తి యొక్క డబ్బులు తనకు చెప్పకుండా తన స్నేహితుడు ఖర్చు పెట్టేసుకుంటే లేక భాగస్వామ్య పద్ధతిలో కొందరు వ్యాపారము చేసుకున్నట్లయితే, ఒకరితో ఒకరు సంప్రదించకుండా భాగస్వామ్యములో లేని వేరొక వ్యక్తిని వ్యాపారములో పెట్టినట్లయితే వ్యాపారము ఏవిధముగా సాగుతుంది. ఇక్కడ పేర్కొనబడిన ఈ చర్యలన్నియు కొన్ని నియమములను మరియు హద్దులను మీరుట వలన ఏర్పడే సమస్యలుగా పరిగణింపబడును. అందువలన ఎటువంటి బాంధవ్యములోనైనా కొన్ని నియమాలు మరియు హద్దులు ఉండవలసినదే.

వాస్తవానికి "ఈ నిబంధన వాక్యములు" (యిర్మీయా 11:3,6,8) అనే మాటలకు సమాంతర భావమునిచ్చే వేరే మాటలు పరిశుద్ధ లేఖనాలలో ఉన్నవి. ఉదా:- ధర్మశాస్త్రము (కీర్తన 78:10) కట్టడలు (కీర్తన 50:16) శాసనములు (కీర్తన 25:10) ఆజ్ఞలు (కీర్తన 103:18) దేవుని వాక్యము (ద్వితియో 33:9) మొదలగునవి.

దేవుడు తన ప్రజలతో ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బాంధవ్యమును నిలుపుకొనుటకు కొన్ని ప్రాముఖ్యమైన నియమాలు అందులో భాగముగా చేర్చబడినవి. నేడు వాటిలో ఏమైనా తేడా ఉన్నదా?

**నీతో సన్నిహిత సంబంధము కలిగియున్న వ్యక్తిని గూర్చి ఆలోచించండి. మీ మధ్య ఎటువంటి నియమాలు పాటించనిచో ఆ సంబంధము ఎంత కాలము నిలుస్తుందో ఊహించుకోండి. లేక మీ ఇష్టము వచ్చినట్లు మీరు ప్రవర్తించే స్వేచ్ఛ మీకు ఉన్నదనుకున్నట్లయితే పర్యవసానము ఏవిధముగా ఉంటుంది? చర్చించండి.**

మంగళవారం మే 18

## నిబంధనలో ఇమిడియున్న ఆజ్ఞలు (ద్వితియో 10:12,13)

ఆజ్ఞలను గురించి ఆలోచించేటప్పుడు నీకుముందుగా కలిగే తలంపులు ఏమిటి? పోలీస్ అధికారులు, వాహనములను నడిపేటప్పుడు అప్పుడప్పుడు ఎదురయ్యే జరిమానాలు, న్యాయమూర్తులు మరియు జైలు మొ॥ ఆలోచనలు వస్తాయి కదా? లేక కొన్ని ఆంక్షలు, నియమాలు, అధికారమును చెలాయించే తల్లిదండ్రులు మరియు శిక్షలు గురించి ఆలోచిస్తారా? లేక క్రమమైన పద్దతులను గురించి సామరస్యముగా మెలగుట స్థిరత్వము లేక ప్రేమను గురించి ఆలోచిస్తారా?

"టోరాహ్" అనే హీబ్రూ పదమును బైబిలులో ధర్మశాస్త్రము అని తర్జుమా చేయబడినది. "బోధించు" లేక ఉపదేశించుట అని దాని భావమైయున్నది. దేవుని యొద్ద నుండి వచ్చే ఉపదేశములన్నింటికి అనగా అవి నీతికి సంబంధించినదైనను లేక పౌర సంబంధమైన, సామాజికపరమైన లేక మత సంబంధమైన విషయాలేమైనప్పటికి ఆ పదము వాడబడుచున్నది. భౌతికముగాను, ఆధ్యాత్మికముగాను మెండైన జీవితమును అనుభవించుటకు తన ప్రజలకు దేవుడు ఎంతో దయతో యిచ్చే వివేకముతో కూడిన సలహాలకు కూడా ఆ పదము వాడబడుచున్నది. అందువలననే కీర్తనకారుడు "యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రములు దానిని ధ్యానించువాడు ధన్యుడు" అని చెప్పియున్నాడు (కీర్తన 1:2).

మనము ధర్మశాస్త్రమును లేక టోరహ్‌ను మోషే గ్రంథములలో వ్రాయబడిన బోధలు మరియు ఉపదేశములను చదివినప్పుడు అవి ఇశ్రాయేలుతో చేసిన నిబంధనలో భాగముగా ఉన్నట్లు గమనించగలము. ఇశ్రాయేలు యొక్క జీవిత విధానములన్నింటిలో అనగా వ్యవసాయము పౌర ప్రభుత్వములు, సామాజిక బాంధవ్యములు మరియు ఆరాధనలో ఆజ్ఞలు లేక ధర్మశాస్త్రము యొక్క పాత్ర స్పష్టముగా కనిపిస్తుంది.

**ఇశ్రాయేలీయులకు దేవుడు అంత వివరముగా ఉపదేశములను ఎందుకు ఇచ్చాడని మీరు అనుకోవచ్చు (ద్వితి 10:13) దేవుడిచ్చిన ఉపదేశాలు వారి మంచి కొరకే అని ఏవిధంగా అనుకుంటారు?**

------------------------------------------------------------

------------------------------------------------------------

నిబంధనలో ఇమిడియున్న ఆజ్ఞలయొక్క పని ఏమిటని ఆలోచిస్తే, నిబంధనలోని మానవ భాగస్వామి యొక్క నూతన జీవితానికి సంబంధించిన మార్గదర్శకాలను అవి అందిస్తాయి. ఈ ఆజ్ఞలు మానవ భాగస్వామిని దేవునిచిత్తమునకు పరిచయము చేసి విధేయత ద్వారా విశ్వాసములోనికి నడిపిస్తాయి.

నిబంధన బాంధవ్యములో సజీవముగా ఉన్న ఇశ్రాయేలీయులు ఇతర దేశములను అనుసరించి నడవలేకపోయేవారు. వారు ఈ లోక సంబంధమైన జీవితవిధానము అనుసరించుటకు సిద్ధముగా ఉండేవారు కాదు. వారు దేవుని యొక్క పరిశుద్ద దేశముగాను, యాజకరాజ్యముగాను, ఆయన స్వాస్థ్యముగాను కొనసాగుటకు అన్ని విషయాలలో విధేయత కనుపర్చేవారు.

**పురాతన ఇశ్రాయేలు వలె ఎడ్వంటిస్టు సభ్యులు ఎన్నో విషయాలలో అనగా క్రైస్తవ జీవితములోని అన్ని దశలలోను ఉపయోగపడే ఉపదేశాలను ప్రవచనసార వరము ద్వారా పొందారు. అవన్నియు ఏదో మానవతలంపులు, క్రియల సహాయముతో కాక అవి దేవుని యొద్ద నుండి వచ్చిన వరముగా ఎందుకు భావించాలి? అదే సమయములో ఆ ప్రవచన వరాన్ని లౌకికమైనదిగా భావించి ఇశ్రాయేలీయుల వలె మనము ఎందుకు ప్రవర్తింపకూడదు?**

బుధవారం మే 19

## దేవుని యొక్క ఆజ్ఞలలో ఉన్న స్థిరత్వము

నిబంధన బాంధవ్యములో ఉన్న దేవుని ఆజ్ఞలు, ముఖ్యమైన ఆయన స్వభావమును గూర్చిన సత్యము విషయమై మనకు ఏమి బోధిస్తుంది? (మలాకి 3:6; యాకోబు 1:17).

దేవుని యొక్క ధర్మశాస్త్రము లేక ఆజ్ఞలు వ్రాతపూర్వకముగానైనను లేక నోటి మాట ద్వారా నైనను తెలియజేయబడిన ఆయన చిత్తమైయున్నది. అది ఆయన స్వభావమునకు నకలు కాబట్టి నిబంధనలో దానిని చేర్చుట వలన మనము దేవుని మీద ఆరాధరపడి యుండవచ్చుననియు ఆయన నిబంధన శాశ్వతమైనదనే అభయము మనకు దొరుకుతుంది. అన్నివేళల మనము ఆయన కార్యములను గురించి పరిశీలనగా తెలుసుకోలేకపోయినను ఆయన నమ్మదగిన వాడని మనము తెలుసుకోగలము. ఆయన సృష్టించిన ఈ విశ్వమంతయు మార్పు చెందని నైతిక మరియు, భౌతిక చట్టముల పరిధి క్రింద ఉంటాయి. ఈ సత్యము మనకు నిజమైన స్వాతంత్ర్యమును సంరక్షణను ఇస్తాయి.

"దేవుడు నమ్మదగినవాడు, ఆధారపడదగినవాడు అనే హామీ ఆయన చట్టమునకు దేవుడైయున్నాడనే సత్యములో దాగియున్నది. ఆయన చిత్తము మరియు ఆజ్ఞలు ఒకటే కదా! దేవునితో బాంధవ్యము నిజమైనది అనేది నిజమని దేవుడు చెప్పుచున్నాడు. అందువలన దేవుని చట్టము విషయములో ఎవరికి తోచినట్లు వారు ఊహించుకునే అవకాశము ఎన్నడూ లేదు.

విశ్వములో అది పూర్తిగా స్థిరమైనది" – వాల్టర్ ఆర్ బీచ్, డైమన్లన్సు ఇన్ సాల్వేషన్, వాషింగ్టన్ డి.సి; రివ్యూ అండ్ హెరాల్డు పబ్లిషింగ్ అసోసియేషన్ (1963). పుట 143.

**దేవుని యొక్క ఆజ్ఞలు ఒక వ్యక్తిని పాపము నుండి రక్షించలేని యెడల దానిని నిబంధనలో ఒక భాగముగా ఎందుకు ఏర్పాటు చేసెను? (ఆమోసు 3:3).**

---------------------------------------------

---------------------------------------------

ఒక బాంధవ్యము కొనసాగాలంటే ఒక ఒప్పందము మరియు సామరస్యత ఉండాలి. దేవుడు లోకమునకు సృష్టికర్తే కాకుండా దానిని నీతిగా పరిపాలించువాడైయున్నాడు. ఆయనతో సామరస్యముగా జీవించుటకు, ఆనందముగా ఉండుటకు ధర్మశాస్త్రము చాలా అవసరమైయున్నది. ఆయన ఆజ్ఞలు, ఆయన చిత్తము, ఆయన ప్రభుత్వమునకు రాజ్యాంగసూత్రములైయున్నవి. ఆజ్ఞలు మనుష్యులను రక్షించుటకు కాదు గాని, దేవుని యెడల మన విధి ఏమైయున్నదో (ఆజ్ఞలు 1–4) మరియు మన తోటి మానవుల యెడల మన విధి ఏమైయున్నదో (ఆజ్ఞలు 5–10) తెలియజేయుటకు వాటి విధియైయున్నది. దేవుని యొక్క నిబంధన జనులు ఏవిధముగా జీవించాలి అనే విషయాలను దేవుడు ఆజ్ఞల రూపములో చూపించాడు. దేవుని యొక్క మార్పు చేయగల కృపతో విశ్వాసిని అనుసంధానపర్చి ఆయన చిత్తమునకు మరియు స్వభావమునకు తగినట్లుగా జీవించుటకు అది సహాయపడుతుంది.

**మీ చుట్టు ప్రక్కల ఒకసారి పరిశీలించండి. చట్ట రహితమైన, వినాశనకరమైన సామాజిక స్థితిని మీరు చూడగలుగుచున్నారా? దేవుని చట్టాన్ని మీరుట వలన మన వ్యక్తిగత జీవితాలలో జరిగిన నష్టాన్ని చూడలేమా? దేవుని ఆజ్ఞలలో ఉన్న మంచితనమును గుర్తించుటకు మన చుట్టూ ఉన్న వాస్తవ పరిస్థితులు ఏవిధంగా సహాయపడును?**

## గురువారం మే 20

## అయితే....

**ఈ క్రింది వచనాలను పరిశీలించండి. వాటన్నిటిలో సమానముగా ఉన్న ఒక విషయము ఏమిటి? నిబంధన స్వభావాన్ని గూర్చి అది ఏమి బోధిస్తుంది?**

ఆది కాం. 18:19 ..........................................................

ఆది కాం. 26:4,5 ........................................................

నిర్గమ 19:5 ..............................................................

లేవీ 26:3 .................................................................

దేవుడు 'నా ఆజ్ఞలను, నా కట్టడలను, నా నియమములను" (ఆది 26:5) విషయములో అబ్రాహాము విశ్వాసముతో కూడిన విధేయతను నాకు చూపిస్తాడని బహిరంగముగానే గుర్తించాడు. నిబంధనలో ఉన్న మానవ భాగస్వామి అబ్రాహామును పోలిన జీవన శైలిని కలిగియుండాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు. నిబంధన బాంధవ్యములో

విధేయత అనునది ఒక ప్రధానమైన, మౌలికమైన విషయముగా సీనాయి నిబంధన ద్వారా బైబిలు తెలియజేయుచున్నది.

నిర్గమ 19:5 చాలా స్పష్టముగ "మీరు నా మాట విని" అని తెలియజేయుచున్నది. నిబంధన కృప ద్వారా అనుగ్రహింపబడినదైనను, దానికి షరతులతో కూడిన కొన్ని విషయాలున్నవని స్పష్టమగుచున్నది. వాగ్దానములతో కూడిన నిబంధనను ఒకరు తిరస్కరించవచ్చును లేక స్వీకరించి బహుమతిగా దీవెనలను పొందవచ్చును. రక్షణార్థమైన బాంధవ్యములోనికి రమ్మని దేవుడు ఎవరిని బలవంతము చేయడు. ఎవరి మీద బలవంతముగా నిబంధనను విధించడు. దానిని అందరికి ఉచితముగానే అనుగ్రహిస్తాడు. దానిని అంగీకరించమని అందరిని ఆహ్వానిస్తాడు. ఒక వ్యక్తి దానిని అంగీకరించినయెడల షరతులు, బాధ్యతలు వర్తిస్తాయి. నిబంధన దీవెనలను పొందుటకు బాధ్యతలను నెరవేర్చుటకాదు గాని నిబంధనా దీవెనలు పొందియున్నారని బహిరంగముగా సాక్ష్యమిచ్చుటకు బాధ్యతలను నెరవేర్చవలసియున్నది. ఇశ్రాయేలు వాగ్దానములను సంపాదించుకొనుటకు విధేయత చూపుట కాదు గాని, ఇవ్వబడిన వాగ్దానములు నెరవేరినవని, పొందియున్నారని తెలియజేయుటకు విధేయత పనికి వస్తుంది. విధేయత దీవెనలను సంపాదించలేదు. దేవుడే వాటిని నెరవేర్చుటకు బాధ్యత తీసుకుంటాడు.

**"కాబట్టి మీరు కుడికే గాని ఎడమకే గాని తిరుగక మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు చేయుటకు జాగ్రత్తపడవలెను. మీరు స్వాధీనపరచుకొనబోవు దేశములో మీరు జీవించుచు మేలు కలిగి దీర్ఘాయుష్మంతులగునట్లు మీ దేవుడైన యెహోవా మీకు ఆజ్ఞాపించిన మార్గములన్నిటిలో నడుచుకొనవలెను" (ద్వితి 5:33). ఇక్కడ ఇశ్రాయేలు కనుక విధేయత చూపించినయెడల దీవెనలను సంపాదించుకొనగలరు అని దేవుడు చెప్పుచున్నట్లు ఉందా? లేక మీరు విధేయత చూపించిన యెడల అది నాకు మార్గమును తెరచును. అప్పుడు నేను మీ మీదికి ఆ వాగ్దానములను తీసుకొని వచ్చెదను అని చెప్పుచున్నాడా? ఈ రెండు భావాల మధ్య ఉన్న తేడా ఏమిటి?**

## శుక్రవారం మే 21

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, "యుగయుగాల అభీష్టము" నుండి 'వివాదము' పుటలు 607, 608 మరియు పితరులు మరియు ప్రవక్తల నుండి 'ధర్మశాస్త్రము మరియు నిబంధనలు' పుటలు 363-373 చదువుడి.

మత్తయి 22:34-40 ఈ క్రింది విషయాలను అర్థము చేసుకొనుటకు ఏవిధముగా సహాయపడుతుంది. 1.ఆయన నిబంధనలో దేవుని ఆజ్ఞలుకున్న స్థానము మరియు దేవుని

ఆజ్ఞలకున్న అర్థము. 2.నిబంధనలో బాంధవ్యము అనే ఈ రెండింటికి సమాన భావము ఉన్నదా? దేవుని యొక్క ఆజ్ఞలను, నియమాలను (రోమా 8:3,4) గైకొనాలనుకున్నట్లయితే క్రీస్తు యొక్క కృప మరియు ఆయన బలమును ఆశించుటకన్నా ముందు వాని హృదయములో ప్రేమ ఉండాలి. ప్రేమ లేకుండా విధేయత చూపుట అసాధ్యము అది విలువలేనిది అవుతుంది. అయితే ఎక్కడైతే ప్రేమ ఉంటుందో అతని జీవితముదానంతటదే క్రమశిక్షణలో ప్రవేశించి దేవుని ఆజ్ఞలలో వివరించబడే ఆయన చిత్తమునకు సామరస్యము కలిగి ప్రవర్తిస్తారు" ది ఎస్‌డి ఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 5, పుట 484.

"దేవుని యొక్క పరిశుద్ధ ధర్మశాస్త్రములోని నియమములలో పరిపూర్ణమైన జీవిత సత్యాలనుగ్రహించగలము. కాలము సమాప్తమయ్యే వరకు ఈ ఆజ్ఞలు నిలిచే ఉంటాయి. క్రీస్తు ఆజ్ఞలను హెచ్చించి గౌరవించెను. అవి విశాలమైన నియమముల మీద అనగా దేవుని యెడల ప్రేమ చూపుట తోటి మానవులయెడల ప్రేమచూపుట అనే విషయాలమీద ఆధారపడి యున్నవి. దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపుటకు తన సొంత ప్రాణమును అర్పించెను. కొండ మీద ప్రసంగము ద్వారా ఆజ్ఞలను బహిరంగముగా గైకొనుటకు ప్రయత్నించుట కాదు గాని హృదయతలంపులలో వాటిని గైకొనాలనే జ్ఞానమును కలిగుండాలని నిరూపించాడు" ఎలెన్ జి వైట్, అపొ.కార్య పుట 505.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మానవులను దేవుని చెంతకు చేర్చుటకు భయమనే తాడుతో కన్నా ప్రేమ అనే దారముతో ఏవిధముగా లాగవచ్చును?
2. మత్తయి 22:37 "అందుకాయన – నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే" ఈ ఆజ్ఞ మొదటిది మరియు ఘనమైనదిగా ఎందుకు ఎంచబడెను?
3. "క్రమము అన్నిటికన్నా మొదటి అవసరమైయున్నదని" సైమన్ వెయిర్ వ్రాసాడు. దానిని 'ది థాట్సు ఆఫ్ అమెరికన్ ఆర్డర్" అనే పుస్తకములో రసల్ కిర్కు తిరిగి వ్రాసాడు. ఈ వారము పాఠమును దృష్టిలో ఉంచుకొని ఈ భావమును నీవెట్లు అర్థము చేసుకుంటావు?

## పాఠము యొక్క సారాంశము

దేవుని యొక్క ఆజ్ఞలు నిబంధనలో భాగమైయున్నవి. అయినప్పటికి నిబంధన ఒక నిజమైన కృపతో కూడినదైయుంది. కృప ఎన్నడు ధర్మశాస్త్రమును లేక ధర్మశాస్త్ర విధులను నిరర్థకము చేయదు. దానికి బదులుగా ఆజ్ఞల ద్వారా కృప బయలుపర్చబడి దానిని ఎవరైతే పొందుతారో వారి జీవితముల ద్వారా వివరించబడుతుంది.

❖❖❖